విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, ఆగస్టు 2023

సాగునీటి ప్రాజెక్టుల రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయండి

కరపత్రాలను విడుదల చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు

నంద్యాల: కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

వెలుగోడు : జీపుజాత నుద్దేశించి మాట్లాడుతున్న రమేష్

డోన్ : కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - నంద్యాల: సాగునీటి ప్రాజెక్టులపై నంద్యాలలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజ నేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి ప్రజాకార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కొరకు ప్రారంభమైన

ప్యాపిలి :గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

బస్సుజాత సెప్టెంబర్ 1న నంద్యాలకు రానున్న సందర్భంగా స్థానిక కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో బస్సు యాత్ర సాగుతుందని, రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులపై సెప్టెంబర్ 1న నంద్యాలలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని వివరించారు. నిత్యం కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నిర్వహిస్తానని చెప్పిన సీఎం జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో ఏఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేసి అధనంగా ఒక్క ఎకరా ఆయకట్టుకు కూడా నీరు అందించలేకపోయారని ఆరోపించారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నా పల్లెత్తు మాటమాట్లాడడం లేదన్నారు. రాయలసీమ ప్రజానీకం రాయలసీమకు రాష్ట్ర రాజధాని, కృష్ణనీటి కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని, సెప్టెంబర్ 1న మున్సిపల్ టౌన్ హాల్లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో సభాధ్యక్షులుగా ఏపీ రైతు

ఆత్మకూరు : జీపుజాతలో మాట్లాడుతున్న నేతలు

సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య పాల్గొంటారని, ప్రధాన వక్తలుగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎంఏ గఫూర్,సీపీఐ రాష్ట్రసహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు హాజరు కానున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఆహ్వానిస్తారని, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు, రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఉపాధ్యక్షుడు సురేష్,చేతివృత్తుల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గోడలపై నినాదాలు రాయించిన నేతలు

సెప్టెంబర్ 1న నంద్యాలలో జరగబోయే సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలనీ కోరుతూ నంద్యాల పట్టణంలోని ముఖ్య కూడళ్లలో సీపీఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా నేతలు గోడలపై నినాదాలు రాయించారు. యువకులతో భారీగా దాదాపు 100 మోటార్ సైకిళ్ళతో బస్సు యాత్రకు భారీగా స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కరువు రక్కసి నుండి రైతన్నను ఆదుకోండి

విశాలాంధ్ర-డోన్ : కరువు రక్కసి నుండి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్ లు అన్నారు.డోన్ మండలంలో రైతులు పంటలేసి దాదాపు 60 రోజులు అవుతున్న వర్షం కనికరించకపోవడంతో వేసిన పంటలన్నీ ఎండిపోవడం జరిగిందని రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలను మంగళవారం పరిశీలించారు. ఈవారు మాట్లాడుతూ డోన్ మండలంలో రైతులు పూర్తిగా వర్షాధారణ వల్లే పంటలేసుకొని జీవిస్తున్నారన్నారు..అయితే ఈ సంవత్సరం వర్షాలు సక్రమంగా కురవకపోవడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని వారన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు కరువు సహాయక చర్యలు చేపట్టి పంట వేసిన ప్రతి రైతన్నకు ఎకరాకు 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించి రైతన్నను ఆదుదుకోవాలని వారు అధికారులను కోరారు. అదేవిధంగా పంట కోసం

తెచ్చినటువంటి బ్యాంకుల్లో అప్పులను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట పరిశీలించిన వారిలో రైతు సంఘం కార్యదర్శి సుధాకర్ ,సిపిఐ ఓబులాపురం శాఖ కార్యదర్శి జి ఓబులేష్, హరి, లక్ష్మన్న, గోరంట్ల తోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు లబ్ధి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లబ్ధి చేకూరుస్తున్నారని డిప్యూటీ సీఎం అంజాద్ భాషా అన్నారు. స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్‌హాలులో మంగళవారం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ నిర్వహించారు. సమీక్ష సమావేశంలో హౌసింగ్, మనబడి నాడు- నేడు, వ్యవసాయం, రీ సర్వే, వైద్య ఆరోగ్యం, ఇరిగేషన్ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్

చైర్మన్ గౌసియా బేగం, జలవనరుల శాఖ చైర్మన్ గిరిజ హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఏర్రబోతుల పాపిరెడ్డి, విజయ డైరీచైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఆర్ఓ పుల్లయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామలింగారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి బాబూలాల్‌తో పాటు మండలాధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వరుణ దేవా కరుణించవా

విశాలాంధ్ర - నందికొట్కూరు : వరుణ దేవా కరుణించవా అంటూ నందికొట్కూరు పట్టణంలోని కోటవీధి నుంచి మహిళా రైతులు మంగళవారం సుంకులా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వరకు పాదయాత్రగా వచ్చి అమ్మవారికి కషా భిషేకం చేసి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ పురపాలక సంఘం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, దేవాలయ ఈవో వెంకటరమణ పాల్గొని రాష్ట్రంలో వర్షం సమృద్ధిగా కురవాలని రైతుల కష్టాలు తీరే విధంగా పాడి పంటలు బాగా పండాలని కోరుకుంటూ సుంకుల పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం మహిళా రైతులు చైర్మన్ ను గౌరవప్రదంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రాల లక్ష్మీదేవి, నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, గోవిందా రెడ్డి, గుర్రాల భాస్కర్, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, పుల్లారెడ్డి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంత నిర్మాణం

ల్లవిశాలాంధ్ర- రుద్రవరం : మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ సచివాలయ ఆవరణంలో రూ.61 వేలతో ఇం కుడు గుంత నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఉపాధి పథకం ఈసి సుబ్బన్న తెలిపారు. మంగళవారం చేపట్టిన ఇంకుడు గుంత నిర్మాణానికి వైఎస్ఆర్సిపి నాయకుడు బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి చెన్నయ్యలు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు నీరు వృధా కాకుండా ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టే విధంగా ఈఇంకుడు గుంతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

దస్తావేజ్ లేఖరులు పెన్ డౌన్

విశాలాంధ్ర-బనగానపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్డు ప్రైమ్ 2.0 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బనగానపల్లె దస్తావేజు లేఖర్ల సంఘం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ శ్రీధర్‌గుప్తాకు మంగళవారం వినతి పత్రం అందేశారు. ఈసందర్భంగా దస్తావేజు లేఖరులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 సందర్భంగా ప్రజలకు మరియు దస్తవేజు లేఖరులకు నష్టం జరుగుతున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపుమేరకు బుధ, గురువారాల్లోనూ పెన్ డౌన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వి రామకృష్ణయ్య, జి మల్లేశ్, మల్లీశ్వరి, నవీన్, బి మధు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం



విశాలాంధ్ర, పెద్దకడబూరు : శంసాద్ ఆదర్శ గ్రామీణ యోజన కింద దొడ్డిమేకల గ్రామాన్ని ఎంపీ సంజీవ్ కుమార్ సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దతామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామాన్ని ఎంపీ సంజీవ్ కుమార్ దత్తత తీర్చుకున్న నేపథ్యంలో మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దొడ్డిమేకల గ్రామంలో ఎంపీ సంజీవ్ కుమార్ సహకారంతో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటి వాటిని నిర్మించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సువర్ణల సునియం, సీడీపీఓ, పంచాయతీ సెక్రటరీ అయ్యపురెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కృషితో రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా మారుతి నగర్ లో కౌన్సిలర్ లాలూ ప్రసాద్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మానపాడు అశోక్, వైసిపి నాయకులు ఉస్మాన్ బేగ్, మధుసూదన్ రెడ్డి, ముచ్చుమరి భాష, బుల్లెద్దుల ఏసన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో యధేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు, నాయకులు సహజ వనరులైన ఇసుక అక్రమంగా త్రవ్వి ప్రజలకు ఉచితంగా చెందాల్సిన ఇసుకను 5 వేల నుండి 6 వేలకు అమ్ముతూ పేద ప్రజలను పీడుస్తున్నరాని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం లో 1500 నుండి 2000 రూపాయలకు ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచితే, నేడు వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి యధేచ్ఛగా ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిపి ఆదాయమే పరమావధిగా భావించి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచి దాదాపు 25 కులవృత్తుల వారిపై ఆదాయానికి గండికొట్టి వారిని ఇబ్బందులకు గురిచేసింది అన్నారు.నిబంధనలు ఉల్లంఘించి వారికి కావాల్సిన మేరకు తవ్వకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధీనంలో ఉండాల్సిన ఇసుకను ప్రైవేట్ పరం చేసి ధనార్జన ధ్యేయంగా పేద ప్రజలనీ పట్టి పీడిస్తున్న ఈ వైసీపీ పై మొదటి నుండి టీడీపీ పోరాటం చేస్తూ పేద ప్రజలకి అండగా నిలుస్తుందని అన్నారు. అనంతరం నియోజకవర్గం పరిశీలకులు బాజీ చౌదరి ఆధ్వర్యంలో, టీడీపీ నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఎమ్మార్వో వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు.

ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో వైసీపీ నేతలు ఇసుకను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వైసిపి ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మండలంలోని కరివేన గ్రామ సమీపంలో ఉన్న ఇసుకరీచ్ వద్ద ఆపార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తన అనుచర గణంతో ఇసుక దోపిడీని అధికారికంగా చేసుకుంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీజు గడువు ముగిసిన ప్రభుత్వ స్థలంలో ప్రయివేట్ వ్యక్తులు ఎలా ఇసుక అమ్ముతారని, ఆన్లైన్ బిల్లులు లేకుండా, ఇష్టానుసారంగా మాన్యువల్ బిల్లులతో ప్రజలను దోచుకుంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉయ్యాలవాడలో..ఉపాధ్యాయులను సన్మానిస్తూ..

మాతృభాష మధురమైనది

విశాలాంధ్ర- నెట్‌వర్క్ : మాతృభాష మధురమైనదని, తల్లిలాంటిదని ఎప్పటికీ మరువరాదని పలువురు పలువురు వక్తలు సూచించారు. మంగళవారం గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా మాతృభాష దినోత్సవం, హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ వేడుకలు ఘనంగా చేపట్టారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, క్రీడాకారులను ప్రత్యేకంగా అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి సన్మానించారు.

నందికొట్కూరులో..శ్లోకా పాఠశాలలో శాప్ చైర్మన్

ఆళ్లగడ్డ.. కేవీ కళాలలో

యాగంటిపల్లె ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీలు..

ఎన్టీఆర్ సేవలను గుర్తించిన కేంద్రం

విశాలాంధ్ర - చాగలమర్రి: దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తి చేసిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ సేవలను కేంద్రం గుర్తించి రూ.100 నాణెంపై ఎన్టీఆర్ చిత్రాన్ని ముద్రించడం ఎంతో హర్షించదగ్గ విషయమని టిడిపి మైనార్టిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ భాష, రాష్ట్ర మైనార్టిసెల్ ప్రధాన కార్యదర్శి ఫరూక్ తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఎన్టీ రామారావు సేవలను దేశం గుర్తించిందని తెలిపారు.

ఎన్టీఆర్ బ్రతికున్నప్పుడు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమా

లను రాష్ట్రానికి అందించడం జరి గిందన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి టిడిపి విజయం సాధించడం తథ్యమని వారు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, నాయకులు మౌలాలి, జిలేబిబాషా, అబ్దుల్లా, అక్బర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సలహాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: పిల్లలకు స్నేహపూర్వక న్యాయ సలహాలపై అవగాహన కల్పించాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణంలో పోలీసు, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ స్కీమ్ 2015లో భాగమైన పిల్లల స్నేహపూర్వక న్యాయ సేవల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో పిల్లలు ఎలా ఉండాలని వారికి అవగాహన కల్పించాలన్నారు. స్కూల్లో పిల్లలకు ఏది మంచి స్పర్శ ఏది చెడు స్పర్శ అని ఉపాధ్యాయురాలతో అవగాహన పిల్లలకు కల్పించాలన్నారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను ఎలా అరికట్టాలో వారికి తెలపాలన్నారు. సమావేశంలో సిఐ నాగ భూషణం, ఎస్సై కృష్ణమూర్తి, ఐసిడిఎస్ అధికారి సూర్యకుమారి, విద్యాశాఖ అధికారి జానకిరాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు సచివాలయం-1పరిధిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల్లోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, ఇన్చార్జి తాసిల్దార్ పుల్లయ్య, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు మద్దూరు హరి సర్వతం రెడ్డి, యువ నాయకులు ఉదయ్ కిరణ్ రెడ్డి, డాక్టర్ వనజ, తమ్మడపల్లి విక్టర్, దామగట్ల యేసు రత్నం, కోళ్ల బాపురం వెంకటేశ్వర్లు, కోనేటమ్మపల్లి బోరెల్లి రఘు, సగినేల ఉషనయ్య, అబ్దుల్ సుకుర్మియా, వేల్పుల చిన్న నాగన్న ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై మారణాయుధాలతో దాడి

విశాలాంధ్ర- డోన్ రూరల్: స్థానిక మార్కెట్‌యార్డు సమీపంలో పాత కక్షలతో చంద్రపల్లెకు చెందిన వడ్డే లక్ష్మన్నపై గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేయడంతో లక్ష్మన్నకు ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని పోలీసులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దాడి చేసిన వారిని త్వరలోనే గుర్తిస్తామని పోలీసులు తెలిపారు.

ఉద్యమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ప్యాపిలి : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పెన్షన్ విద్రోహ దినోత్సవమైన సెప్టెంబర్ 1 వ తేదీన సీ.పి.యస్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న వై నాట్ ఓ.పి.యస్ ఉద్యమానికి యస్‌టియు సభ్యులు, ఉపాధ్యాయులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యస్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక యస్.టి.యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యస్.టి.యు నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపియస్ విధానాన్ని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చి ఇప్పటికి నాలుగున్నర సంవత్సరం పూర్తయిన ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు ఏమాత్రం చేసిందేమీ లేదని మాట తప్పిన ముఖ్యమంత్రి అని ఆయన విమర్శించారు. సెప్టెంబర్ 1న చేపడుతున్న విజయవాడ ఉద్యమంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర. నందికొట్కూరు : ప్రతి గ్రామానికి తాగు, సాగునీటి సాధనకై సిపిఐ బస్సు యాత్ర సెప్టెంబర్ 1వ తేదీన నంద్యాలలో జరుగు రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి కోరారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా జీపు జాతతో ప్రజలను చైతన్య పరుస్తూ మంగళవారం చివరి రోజు నందికొట్కూర్ పటేల్ సెంటర్ కు చేరుకోవడం జరిగింది. జీపు జాత ముగింపు సందర్భంగా రఘురాం మూర్తి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సిపిఐ జిల్లా నాయకులు ప్రసాద్, రమేష్ బాబు, ఏపీ మహిళా సంఘం నాయకురాలు రజితమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, దినేష్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యలపై చర్చేది..

ఎక్కడ సమస్యలు లేవన్నట్లు కూర్చున్న ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర : నందవరం : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన,ఎంపిడిఓ దశరథ రామయ్య,ఆధ్వర్యంలోమండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు ఆసక్తి చూపలేదని చెప్పవచ్చు 11గంటల సమయం అయిన అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ప్రజా ప్రతినిధులు కూడా అలసత్వం వహించారు. మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి,జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు. సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకు, వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరుపై సమావేశంలో ఇప్పటివరకు ఎవరూ అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. దీనివల్ల సర్వసభ్య సమావేశం ప్రతిసారి నామమాత్రంగానే జరుగుతుంది. నామమాత్రంగా వివరాలు చెప్పుకొని గంట సమయంలోనే సమావేశం ముగించుకుంటున్న పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి. ఇప్పటివరకు జరిగిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికి తెలియవు. ఈ సమావేశంలో సమస్యలపై చర్చకు దారి తీసే నాయకులే మండలంలో కరువయ్యారు. ఇప్పటికైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు, వాటి అభివృద్ధి, వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని మండల ప్రజలు

కోరుకుంటున్నారు.కేవలం ముగతి ఎంపిటిసి పురుషోత్తం రెడ్డి మాత్రమే తహసీల్దార్ రెండు సమావేశాలకు హాజరు కాలేదని, కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముగతి విరుపాక్షి రెడ్డి, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, ఆగస్టు 2023

గ్రాంట్ నిధులు వివరాలు తెలపండి

విశాలాంధ్ర– పత్తికొండ: మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికై మండల గ్రాంట్ నిధులు ఎంత మంజూరయ్యాయి, అందుకు సంబంధించిన వివరాలు తెలపాలని సీపీఐ ఎంపీటీసీ పెద్ద ఈరన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణదాసు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ ఎంపీటీసీ పెద్దఈరన్న మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి గత సమావేశంలో చేసిన తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. మండల గ్రాంట్ నిధులను ఎంపీటీసీలకు వర్తింప చేయాలన్నారు. ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో సరైన వర్షాలు కురవక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని, పత్తికొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. అధికారపార్టీకి చెందిన సర్పంచు కేశవ రెడ్డి పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని చందోలి ఎంపీటీసీ ప్రశ్నించారు.

ఈ సమావేశంలో తహసిల్దార్ విష్ణుప్రసాద్, ఎంపీడీవో కవిత, డీఎల్‌పీఓ శ్రీకాంత్ చౌదరి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలక ప్రభుత్వాలను గద్దె దించుదాం..

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

పత్తికొండ : జెండా ఊపి జాతను ప్రారంభిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

దేవనకొండ : ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ఆదోని : విరూపాపురంలో గోడపత్రిక విడుదల చేస్తున్న నేతలు

విశాలాంధ్ర– పత్తికొండ : ప్రజావ్యతిరేక విధానాలకు పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారనీ, అలాంటి ప్రభుత్వాలను గద్దె దించడానికి ప్రతిఒక్కరూ సమాయత్తం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. మంగళవారంరాష్ట్రాన్ని రక్షించండి–దేశాన్ని కాపాడాలంటూ సీపీఐ తలపెట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్‌సర్కిల్ కూడలిలో జీపుజాతాను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని విమర్శించారు. మోడీ పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, సామాన్య ప్రజలు ఏమికొనలేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జగన్ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తూ, అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి సాగు, తాగు నీరు అందించాలని డిమాండ్‌చేశారు. హంద్రీనీవా ద్వారా జిల్లాలో 106 చెరువులకు తక్షణమే నీళ్ల నింపాలని, హంద్రీనీవా కింద ఉన్న కుడి, ఎడమ కాలువ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2న బస్సుయాత్ర పత్తికొండకు చేరుకుంటుందని, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్దఈరన్న, ప్రజాసంఘాల నాయకులు నెట్టి కంటయ్య, ధనుంజయ, హనుమేష్, నజీర్, రమేష్, రాజప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

విశాలాంధ్ర– దేవనకొండ రూరల్: మండల పరిధిలోని తెర్నేకల్‌లోని ఎల్లమ్మ పేటలోని ఎల్లమ్మ గుడిలో వరుణ దేవుడు కరుణించాలని పూజలు మెదలుపెట్టి అక్కడి నుండి ఎస్సీకాలనిలోని మారెమ్మ గుడికి చలువ కుండలతో పూజలు చేశారు. చిన్న పిల్లలు పూజలో పాలి భాగస్తులు అయ్యారు. సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, వడ్డె లక్షుమన్న, బతకన్నా, పోస్టల్ మునిస్వామి ఫీల్డ్ అసిస్టెంట్ మధు మరియు వైసిపి నాయకులు లింగన్న, యేసేపు, నాగన్న, గ్రామ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జ్యోతి డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర –కర్నూలు సిటీ : నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్ గుర్తింపును రద్దుచేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. డయాగ్నోస్టిక్ సెంటర్ల పరిశీలనలో భాగంగా మంగళవారం ఏఐవైఎఫ్ నాయకుల బృందం జ్యోతి దయాగ్నోస్టిక్ సెంటర్‌ను సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ టెస్టులకు వసూలు చేయ్యాల్సిన రేట్లపట్టికను (సిటీ చాట్) ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అర్హత లేని టెక్నీషియన్స్‌తో టెస్టులు నిర్వహిస్తున్నారని, ఇది ప్రజల ప్రాణాలకే ప్రమాదకరమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లతో కుమ్మక్కై అవసరం ఉన్నా లేకపోయినా గర్భిణీలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. అరగంట పరిశీలనలో ఆర్ఎంపీ డాక్టర్ల సిఫారసుతో జ్యోతి దయాగ్నోస్టిక్ సెంటర్‌కు ఎంతో మంది పేదలు రావడం జరిగిందని, యాజమాన్యం ఇష్టానుసారంగా రేట్లు వేసి అమాయక ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తూ వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నరన్నారు. అర్హత లేని ఆర్ఎంపీ డాక్టర్ల సిఫారసు చేసినరిసిప్ట ఆధారంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య శాఖ అధికారిని కలిసి పిర్యాదు చేస్తామన్నారు.

కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య ,నగర నాయకులు చంటి, హుస్సేన్, శేషన్న పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ సేవలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను మరింత విస్తృతం చేయాలని కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షురాలు ఎస్వీ.విజయ మనోహరి కోరారు. మంగళవారం ఆమె అధ్యక్షతన డి.ఎల్. ఎం.ఆర్.సి. సమావేశం జరిగింది. బ్యాంకు సేకరించిన డిపాజిట్లు, ఇచ్చిన ఋణాలు, వసూళ్ళు తదితర వాటిపై చర్చించి, డిపాజిట్లు సేకరించడానికి నూతన డిపాజిట్ పథకంను ప్రవేశపెట్టాలని ఆమె సూచించారు. బంగారు ఆభరణలపై ఋణాలను విరివిగా జారీ చేయాలని ఆమె కోరారు. బ్యాంకు యొక్క నిరర్థక ఆస్తులకు సంబంధించి ఎక్కువగా బకాయిలువున్న ఆలూరు, ఆదోని, పత్తికొండ, డోన్ బ్రాంచిల సిబ్బందితో ఆమె మాట్లాడారు. నిరర్థక ఆస్తులకు సంబంధించి తగిన దిశ నిర్దేశాలను సూచిస్తూ రికవరీ టీంలను కూడా పంపనున్నట్లు చెప్పారు. రైతు సోదరులకు, ఖాతాదారులకు నిరంతరం ఋణ వితరణ నిమిత్తం కర్నూలు జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములకు రూ. 40కోట్లు కేటాయించడం జరిగిందని, ఋణ వితరణ, ఋణ వసూళ్ళు ముమ్మరం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధికారి రామాంజనేయులు మాట్లాడుతూ నిరర్థక ఆస్తులను ఈ సంవత్సరాంతానికి తగ్గించుకొని అధిక లాభాలను గడించుటకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతేడాదిలో అధిక నిరర్థక ఆస్తులు వున్న వాటిని వసూలు చేసి కృష్ణానగర్ బ్రాంచి ఆకోవలో నుండి వచ్చినందుకు అభినందించడమైనది. సమావేశంలో డి.సి.ఒ. ఎస్.రామాంజనేయులు, నాబార్డుడి.డి.యమ్. సుబ్బారెడ్డి, డి.ఆర్.ఒ.ఎస్.డి.నాగలింగేశ్వరి, మేనేజర్ ఒ.ఎస్.డి. ఎమ్. విజయకుమార్, పర్సన్ ఇంచార్జ్ సభ్యులు గుండం సూర్యప్రకాష్ రెడ్డి,కె. వెంకట రమణా రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,రాఘవేంద్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్లు కె.ఉమా మహేశ్వరరెడ్డి, బి.సునీల్‌కుమార్, బి.వి.నాగిరెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ఎస్. కృష్ణమూర్తి, కె.రామ్‌మోహన్, సి. త్రినాథ్ రెడ్డి, ఈ.గీత బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రనిర్మాణ మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: వచ్చే నెల 1213,14 తేదీల్లో నెల్లూరులో జరగనున్నఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభల కరపత్రాలను మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.శ్రీరాములుగౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుడి.సోమన్న, ఎస్. షాభీర్‌బాషాలు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిందని,అందులో భాగంగానే దేశంలో నూతన జాతీయ విద్యావిధానం రద్దు, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు, పాఠశాలల హేతిబద్ధీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు.జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం దూరం చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన నిధులను పూర్తిగా చెల్లించకుండా రకరకాల కొర్రీలు పెట్టి విద్యార్థులకు అరకొరగా చెల్లింపులు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందించాల్సిన వైద్య విద్యను పూర్తిగా ప్రైవేట్ పరం చేసి రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. 100 శాతం ఉచితంగా వైద్య విద్యలో సీట్లను ఇవ్వా లని, వెంటనే 107,108 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రం లోని 26 జిల్లాల నుంచి విద్యార్థి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, మేధావులు, విద్యావేత్తలు హాజరవుతా న్నారన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధి కారి మునిస్వామి, ఉపాధ్యక్షుడు శరత్‌కుమార్, నగ ర అధ్యక్ష, కార్యదర్శులు చంటి, మునిస్వామి,విజయ్ యాదవ్, అశోక్, రవి,రాజశేఖర్, కళ్యాణ్ రాముడు, రంగస్వామి, శివరాజు పాల్గొన్నారు.

స్టేడియం అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయింపు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : అవుట్ డోర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చంద్ కాంస్య విగ్రహాన్ని కర్నూలు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్ ఆవిష్కరించారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా,పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చాంద్ జయంతిని పునస్కరించుకొని అవుట్ డోర్ స్టేడియంలో పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చాంద్ కాంస్య విగ్రహాన్ని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ ఆవిష్కరించారు. ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్ 117వ జన్మదినాన్ని పురస్కరించుకొని 27వ అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రతిఏటా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, అందులో భాగంగానే క్రీడాకారులను గౌరవించు కోవాలన్నారు. బహుళ వ్యాయామం కోసం ఎంపీ నిధుల నుండి రూ.10 లక్షలను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మరియు సెట్కూర్ సీఈఓ రమణకి అందజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చాంద్ ఒలంపిక్ గేమ్స్ లో మూడుసార్లు మెడల్స్ సాధించారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత కూడా ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులను శాలువులతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బివై.రామయ్య ,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మరియు సెట్కూర్ సీఈవో రమణ, డిప్యూటీ మేయర్ రేణుక సిద్ధారెడ్డి, కార్పొరేటర్ శ్వేతారెడ్డి, డిఎస్‌పి శ్రీనివాసరావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రతపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర– సి.బెలగల్ : రైతులు వర్షాభావ పరిస్థితులకు అనుకూలంగా పంటలు సాగు చేసుకోవాలని శాస్త్రవేత్తలు శివరామకృష్ణ, కళ్యాణిలు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన సి.బెలగల్‌లోని వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి జి.మల్లేష్ కుమార్ అధ్యక్షతన అధిక సాంద్రతపైన మొక్కలు, పత్తి పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు వర్షాభావ పరిస్థితులకు అనుకూలంగా పంటలు వేసుకోవాలని అలాగే ఎరువుల యొక్క ప్రాముఖ్యత మరియు సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునెప్ప,సర్పంచ్ పాండు రంగన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర –ఆస్పరి : తీవ్ర వర్షాభావ దృశ్య ఆస్పరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి విరూపాక్షిలు డిమాండ్ చేశారు. మంగళ వారం ఆస్పరి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటపొలాలను సీపీఐ, రైతు సంఘం నాయకులు పరిశీలించారు.ఏపీ రైతుసంఘం మండల అధ్యక్షులు ఉరుకుందప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అరకొర వర్షాలకు ఖరీఫ్ సీజన్లో పంటలను రైతులు అప్పులు చేసి సాగు చేశారన్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ వాడుముఖం పట్టాయన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30 వేల పంట నష్టపరిహారం, ఖరీఫ్‌లో రైతు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలు రద్దు చేయాలన్నారు. నష్టపోయిన రైతుల జాబితా నివేదికలు తయారుచేసి తక్షణమే ప్రభుత్వానికి నివేదిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్య దర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, వెంకటేష్, రామన్న, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

3న దేవరగట్టులో వేలం పాటలు

విశాలాంధ్ర– హొలగుంద : మండలంలోని నేరకిణి దేవరగట్టులో సెప్టెంబర్ 3న టెంకాయ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. నేరనికి నేరనికి తాండ సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు.వేలంపాటలో పాల్గొనేవారు రూ.5 వేలు ధారావతు చెల్లించి పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

అవగాహన కల్పించడానికే క్షేత్ర సందర్శన

విశాలాంధ్ర– పెద్దకడబూరు : మండల పరిధిలోని గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలపై అవగాహన కల్పించడానికే క్షేత్ర సందర్శన చేపట్టినట్లు బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శ్రాస్తవేత్త డాక్టర్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో నౌలేకల్, బసలదొడ్డి గ్రామాల రైతులు సాగు చేసిన పత్తి, మిరప, ఉల్లి తదితర పంటలపై ఆశించే చీడపీడలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలకు ఆశించే తెగుళ్ళు, నివారణ వంటి అంశాలపై పూర్తి స్థాయిలో వివరించినట్లు వారు తెలిపారు.

క్లాప్‌మిత్ర బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర–కోసిగి: మిత్ర కార్మికులకు పెండింగ్లో ఉన్న 18నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి , ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్ లు మాట్లాడుతూ క్లాప్ మిత్ర కార్మికులకుతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేయించుకుని 18 నెలల జీతాలు చెల్లించకుండా అధికారులు ఏడాదిగా జీతాలు చెల్లించకుండా వారి కడుపు కొడుతున్నారని వారు మండిపడ్డారు. తక్షణమే కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు. స్పందించిన అధికారులు త్వరలోనే కార్మికుల జీతాలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

కార్యక్రమంలో క్లాబ్‌మిత్ర కార్మికులు, సీపీఐ నాయకులు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచుతున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర– పెద్దకడబూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం ఎదోక వస్తువుపై ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని విధంగా భారం వేస్తూ నట్టేట ముంచుతున్నాయనీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించండి–దేశాన్ని కాపాడండి అంటూ మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడ బూరు బస్టాండ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, నాయకులు తిక్కన్న, చంద్ర, యాసిన్, ఆటో శంకర్, నాగేష్, నర్సింహులు, భాషలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ సెప్టెంబర్ 2న రానున్న బస్సుయాత్రను నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా నందమూరి హరికృష్ణ వర్ధంతి

విశాలాంధ్ర – ఆస్పరి : తెలుగుదేశం పార్టీ చైతన్య రథసారధి, సినీరంగంలో నటుడుగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న నందమూరి హరికృష్ణ 5వ వర్ధంతి వేడుకలు ఆస్పరిలో మంగళవారం టిడిపి మండల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సతీష్ కుమార్, యూత్ మండల కన్వీనర్ రాఘవేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ఫొటో వీరేష్ , తెలుగు యువత నాయకులు పూజారి మహేష్, మరేష్, వీరేష్, జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షులు వీరేష్‌లు పాల్గొన్నారు.

భానుడు భగ భగ పంటలు విలవిల

విశాలాంధ్ర–దేవనకొండ : వేసవి తరహాలో భానుడు భగ భగమంటున్నాడు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సరైనస్థాయిలో కురవక పంటలు వాడుముఖం పట్టాయి. జూలై ఆరకోరగా కురిసిన వర్షాలకు పత్తి ,వేరుశెనగ,అముదం ,తదితర పంటలు సాగు మొదలైంది.మండలంలో కొన్ని ప్రాంతాలలో సరైన వర్షాలు లేక వేసిన పంటలు ఎదుగల లేకపోవడంతో పత్తి ,అముదం ,వేరుశెనగ మొక్కలు చనిపోవడం జరిగింది. రైతులు వేలాది రూపాయాలు పెట్టుబడులు పెట్టి సాగు చేసి లబోదిబో మంటున్నారు.ఆగస్టు ముగుస్తుండటంతో సగం ఖరీఫ్ సీజన్ ముగిసిపోవడంతో రైతులకు పంట దిగుబడులపై ఆశలు సన్నగిల్లాయి. మధ్యాహ్నం సమయంలో ఏండ తీవ్రతకు అముదం ,వేరుశెనగ పంటలు మొక్కలు డీలా పడిపోతున్నాయి. మండలంలో ఆది నుండి పత్తి రైతులు చిత్తైతున్నారు. జూన్‌లో పత్తి విత్తనాలు నాటితే సరైన స్థాయి మొలకలు రాకపోవడంతో ఒకటికి మూడు సార్లు పత్తి విత్తనాలు నాటారు.ఇప్పటికి మొక్కలు పెరగక, వాడువడు తుండటంతో రైతులకు ఆవేధన తప్పడం లేదు.గత ఏడాది కూడా మండలంలో పత్తిరైతులు నష్టాలతో ఇబ్బందుల ఏదుర్కోంటే ఈ ఏడాది కూడా పత్తిరైతులకి నష్టాలబాట తప్పడం లేదు.

ప్రారంభమైన రాఘవేంద్రుని ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర – మంత్రాలయం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి 352 ఆరాధన ఉత్సవాలు మంగళవారం భక్తుల మధ్య ఘనంగా ప్రారంభమై ప్రారంభమయ్యాయి. మఠం ప్రస్తుత పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రారంభించారు.మొదట రోజులో భాగంగా రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పంచామృతాభిషేకం, తులసి అర్చన విశేష పూజలను నిర్వహించారు. అనంతరం మఠం ప్రాంగణంలో ధ్వజరోహణ, గోపూజ చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు మేనేజర్ తెలిపారు.

ప్రవేశపెట్టిన జీవోలను రద్దు చేయాలి

విశాలాంధ్ర – ఆదోని రూరల్ : ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద వైద్య విద్యార్థులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 107, 108లను తక్షణమే రద్దు చేయాలని ఆర్పీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ముఖద్వారం ఎదుట ప్రధాన రహదారిపై ఆర్పీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. రాజ్యాంగం ప్రకారం అనగారిన వర్గాలకు 50 శాతం రాయితీ ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరమయ్యే విధంగా జీవోలను తీసుకు రావడం సిగ్గుచేటు అన్నారు. అగ్రవర్ణ విద్యార్థులకు 10 శాతం రిజర్వే షన్లు కల్పించే విధంగా తీసుకువచ్చిన విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రామ కృష్ణ, రామానాయుడు, అనిల్, రవి, పవన్, జాను, అశోక్, రామలింగ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు నిధులు మంజూరు

విశాలాంధ్ర బ్యూరో –కర్నూలు: ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రిలో సివిల్, నిర్వహణ పనుల కోసం ప్రభుత్వం రూ.3 కోట్లు మం జూరు చేసిందని, ఈ మొత్తాన్ని రోగులకు సౌకర్యవంతంగా ఉండే పనులకు మాత్రమే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఏపీఎస్ ఎంఐడీసీ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు డా. సంజీవ్ కుమార్,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకట రంగారెడ్డి,కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.తొలుత ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టును చదివి వినిపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3 కోట్లను ఇంజనీర్ల కోణంలో కాకుండా, రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఖర్చు చేయాలని సూచించారు..ఆస్పత్రి లోని ఆయా విభాగాల హెచ్ఓడీలతో మాట్లాడి అత్యవసరమైన పనులను చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి,డా.సుధాకర్ ఎంపీ డాక్టర్ సంజీవ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.సుధాకర్, వెంకటేశ్వర రావు, ఈఈ, డి ఈ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియా పై సత్యాగ్రహం

విశాలాంధ్ర – కౌతాళం : మండలంలోని గుడి కంబళి గ్రామంలో మంగళవారం ఇసుక రీచ్ దగ్గర సుఖ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఇసుక రీచ్‌ల దగ్గర మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇన్చార్జి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఆదోని ఇన్చార్జి మీనాక్షి నాయుడు, ఎమ్మిగనూర్ ఇంచార్జ్ బీవీ జయనాగేశ్వరరెడ్డి, పత్తికొండ ఇంచార్జ్ శ్యాంబాబుల ఆధ్వర్యంలో ఇసుక సత్య గ్రహం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు కొత్త ఇసుక పాలసీ అంటూ ప్రజల్ని మభ్యపెట్టి రాగానే ఇసుకను దొరక్కుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడంతో పాటు సంబంధిత కార్మికులు ఆత్మహత్యలకు కూడా పాల్గొనడం జరిగింది. ఎక్కడికక్కడ ఇసుక రీచ్‌లో ఏర్పాటు చేసుకొని స్థానిక ఎమ్మెల్యేలు నాయకులు ఇసుకను అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని స్పందించి ఇసుక అక్రమ రవాణాపై విచారణ చేపట్టాలని కోరారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడుతో సాధ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే గతంలో ఇసుకను సరళంగా ప్రజలకు ఎలా అందించామో అలాగే అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాతో వేల కోట్లు దోచుకున్న ఏకైక పార్టీ వైసీపీయే అన్నారు 2024 ఎన్నికల్లో ప్రజలను దోచుకుంటున్న వైసీపీని గద్దె దించాలన్నారు.ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

రోడ్డు గుంతలు పూడ్చకపోతే ఎలా..

విశాలాంధ్ర– హొలగుంద : హొలగుందవయా హెబ్బట ధనాపురం వరకు కొత్త రోడ్డు నిర్మించాలని కాంట్రాక్టర్ టెండర్ను రద్దుచేసి రిటెండర్ పిలవాలంటూ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అధికారులపై ధ్వజ మెత్తారు.మండల సర్వసభ్య సమావేశం ఎండిఓ కార్యాలయంలో మంగ ళవారం ఎంపీపీ నూర్జహాన్‌బి అధ్యక్షతను జరిగింది. ఆర్‌అండ్‌బి ఏఈలు రవికాంత్, ఖలీల్, బాబులు సమావేశంలో మాట్లాడుతుండగా ప్రజాప్రతి నిధులు అడ్డుతగిలి అధికారులతో వాగ్వాదానికి దిగారు.కనీసం గుంతలు కూడా పూడ్చకపోతే ఎలా అంటూ ఆగ్రహించారు. రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు తీవ్రఇబ్బంది పడుతున్నారని అధికారులను నిల దీ శారు. మంత్రి చొరవతో రోడ్డు వేశామని వర్షం వస్తే మట్టి కొట్టుకుపో తుందని ఆరోపించారు. మిగిలిన శాఖల అధికారుల తీరును సమావేశం లో ప్రజాప్రతినిధులు ఎండగట్టారు.

తెలుగు భాష సంపూర్ణంగా అమలు చేయాలి

విశాలాంధ్ర నెట్ వర్క్ : గ్రాంధిక భాషలోని తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా తీర్చిదిద్దిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగుభాష వినియోగం సంపూర్ణంగా అమలుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రముఖులు ముక్తకంఠంతో పేర్కొన్నారు.